

సమావేశంలో మాట్లాడుతున్న గజ్జల కాంతం

ఉద్యమకారులను గుర్తించాలి : వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కేసుల నమోదుతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ప్రయోజనాలు కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. దివ్యాంగులు, మహిళలు ఉద్యమంలో పాల్గొన్నా.. కేసులు నమోదు కాలేదని, కొందరు మారు పేర్లు చెప్పడంతో అసలు పేర్లపై కేసులు నమోదైన వివరాలు లేవన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అసలైన ఉద్యమకారులకు తగిన గుర్తింపునివ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు కమిటీ వేసి పార్టీలకతీతంగా పోరాడాలన్నారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమ ద్రోహి అయ్యారన్నారు. కేసీఆర్ జన్మలో మళ్లీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని పిడమర్తి రవి అన్నారు. 250 గజాల భూమి, రూ.25 వేల పెన్షన్ ప్రకటనపై సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. ఇది ఉద్యమకారులకు దక్కిన తొలి గుర్తింపు అన్నారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కాళ్లు పట్టుకునే అవసరం మాదిగ జాతికి లేదు

- టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

రాంనగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఎవరి కాళ్లు పట్టుకునే అవసరం మాదిగజాతికి లేదని, మాదిగల హక్కుల కోసం ఎంతకైనా పోరాటం చేస్తామని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణమాదిగ జాతిని ఆత్మగౌరవం నుంచి బానిసత్వం వైపు నడపాలని అనుకుంటున్నారని ఆరోపించారు. మందకృష్ణమాదిగను నడిపిస్తున్న మనువాద బీజేపీకి తెలంగాణలో ఆస్కారమే లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ జాతి బీజేపీకి ఓటు ద్వారా బుద్ధిచెబుతుందని ఆయన హెచ్చరించారు.

జేఎన్‌టీయూలో అఫిలియేషన్ దందా..!

- ఇంజనీరింగ్ కళాశాలల గుర్తింపు దరఖాస్తుకు నేటితో ఆఖరు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ అధికారులు ఈ ఏడాది త్వరగా అఫిలియేషన్ తీసుకోవాలంటూ తమను ఎందుకు తొందర పెడుతున్నారో అర్థం కావడం లేదని ప్రైవేటు కళాశాలల యాజమాన్య ప్రతినిధులు వాపోతున్నారు. ఎన్‌వోసీలకు ఇచ్చిన గడువును 10 రోజుల ముందుకు ప్రీపోన్‌మెంట్ చేయడం, ఆదివారంలోగా అఫిలియేషన్‌కు దరఖాస్తు చేసుకోకుంటే భారీగా జరిమానా విధిస్తామనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పైఅధికారులను సంతృప్తిపరచడం కోసమని అఫిలియేషన్ దందాలకు తెరతీయడం సమంజసంగా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యమైతే 100 శాతం ఫీజును జరిమానా అదనంగా చెల్లించాలంటూ.. ఈ నెల 12న యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరిట విడుదల చేయడం దారుణమని పేర్కొన్నారు. జరిమానాల పేరిట ప్రైవేట్ కళాశాలలపై జేఎన్‌టీయూ భారం మోపితే.. ఆ భారం అటూ ఇటూ తిరిగి ఆయా కాలేజీల్లో చేరే విద్యార్థులపైనే పడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. కాగా, అఫిలియేషన్ ప్రక్రియ ఆలస్యం కాకూడదనే ఈ ఏడాది త్వరగా ప్రారంభించామని వీసీ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి తెలిపారు.

27 నుంచే ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు..

ఈ నెల 27 నుంచే ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో నిజనిర్ధారణ చేస్తామని, మార్చి 20లోగా ఆ ప్రక్రియ పూర్తి చేస్తామని రిజిస్ట్రార్ జారీ చేసిన సర్క్యులర్‌లో ప్రస్తావించారు. వాస్తవానికి గతేడాది ప్రైవేట్ కళాశాలల్లో ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలను ఏప్రిల్ 20 నుంచి నిర్వహించారు. ఈ ఏడాది రెండు నెలలు ముందుగా చేపట్టడానికి కారణాలేమై ఉంటాయా అని పలువురు చర్చించుకుంటున్నారు.

కైతలాపూర్ గ్రౌండ్‌లో డ్రోన్ విన్యాసాలు



డ్రోన్ షోలో సీఎంఆర్ సంస్థ సభ్యులు, మోడళ్లు



డ్రోన్ షోలోని దృశ్యం

అల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి కైతలాపూర్ గ్రౌండ్‌లో మెగా డ్రోన్ షోను శనివారం నిర్వహించారు. ఈ షోలో సీఎంఆర్ సంస్థకు సంబంధించిన విశేషాలను, తాము అందిస్తున్న విభిన్న రకాల ఉత్పత్తులు, ప్రత్యేకతలను వివరించారు. నగధగలు.. మోడల్స్ హోయలు మరోవైపు సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువలరీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లామ్ వాక్ కూడా కళ్లు జిగేల్ మనిపించింది. బిగ్‌బాస్ ఫేం జెస్సీ సారథ్యంలో జరిగిన ఈ ర్యాంప్ వాక్‌లో అందమైన మోడల్స్ ఆభరణాలను మేనిపై మెరిపిస్తూ జ్యువలరీ ప్రియులను ఆకట్టుకున్నారు. ఎండీ సత్యనారాయణ మాట్లాడుతూ నగరవాసులకు వైవిధ్య భరిత అనుభూతి అందించాలని డ్రోన్ షో నిర్వహించామన్నారు.

అశ్లీల ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్

- సైబర్ నేరగాడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో బాలికలను ట్రాప్‌చేసి అశ్లీల ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్న సైబర్ నేరగాడి ఆటకట్టించారు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు. జాయింట్ సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెంకు చెందిన నిందితుడు ఆర్టిస్ట్ - విజయ్ - కుమార్ - 11005 పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించాడు. పార్ట్‌టైం జాబ్స్ ఫర్ గర్ల్స్ పేరుతో స్టేటస్‌లు పెట్టేవాడు. అతన్ని సంప్రదించినవారికి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపి, ఫ్రెండ్స్‌గా మార్చుకొని రోజూ చాటింగ్ చేసేవాడు. తన మాయమాటలతో న్యూడ్ ఫొటోలు, న్యూడ్ వీడియోలు తీసుకునేవాడు. ఆ తర్వాత వాటిని అడ్డం పెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసేవాడు. బాధితుల ఫిర్యాదు మేరకు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం రంగంలోకి దిగి టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి సైబర్ నేరగాడిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

వండర్స్ ఆఫ్ ద వైల్డ్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీ

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ ప్రియుల కోసం నికాన్ ఇండియా సంస్థ తొలిసారిగా వండర్స్ ఆఫ్ వైల్డ్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీని వరల్డ్‌వైడ్ ఫండ్ ఫర్ నేచర్- ఇండియాతో కలిసి నిర్వహిస్తోంది. మార్చి 3 వరకు జరుగుతుంది. విజేతలకు నికాన్ జెడ్ సిరీస్ కెమెరాలు బహుమతిగా అందజేస్తారు. టాప్ 10లో నిలిచిన వారికి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా నేచర్ స్టోర్ మర్చండైజ్‌ను అందించనున్నారు. ఆసక్తి గల వారు నికాన్ ఇండియా వెబ్‌సైట్ (https://capturewithnikon.in/wondersofthewild)లో, ఇన్‌స్టాగ్రామ్ @NikonIndiaOfficialలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు.

నేడు సనత్‌నగర్‌లో అగ్నిమాపకశాఖ ప్రధాన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లో క్రెడాయ్ సహకారంతో రూ. 17 కోట్లతో నిర్మితమైన అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం వర్చువల్‌గా ప్రారంభిస్తారని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. 29,653 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల్లో అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించారు. సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్, మొదటి అంతస్తులో అగ్నిమాపక కేంద్రాలు, రెండో అంతస్తులో కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి కార్యాలయం, డీజీ, అడిషనల్ డైరెక్టర్స్ కార్యాలయం, నాలుగో అంతస్తులో డైరెక్టర్ జనరల్, బోర్డు రూమ్ ఏర్పాటు చేశారు.

త్రోబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ త్రోబాల్ సంఘం నూతన అధ్యక్షుడిగా వి.నవీన్ యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం యూసుఫ్‌గూడలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, కోశాధికారిగా వెంకట్ బాధ్యతలు స్వీకరించారు. శాట్స్ నుంచి అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, జాతీయ త్రోబాల్ సంఘం నుంచి మధు ఎన్నికల పరిశీలకులుగా హాజరయ్యారు.

ఛత్రపతి శివాజీ జయంతిని జాతీయ సెలవుగా ప్రకటించాలి

ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి సనత్‌నగర్ వరకు శోభాయాత్ర



శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ప్రతినిధులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఛత్రపతి శివాజీ జయంతి ఫిబ్రవరి 19ని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ శనివారం డిమాండ్ చేసింది. ఆయన జయంతి సందర్భంగా ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల నుంచి సనత్‌నగర్ వరకూ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ దశరథరావ్‌చవాన్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు దిలీప్‌ఘనాటే, బాలకృష్ణ, రమేష్, అనంతలక్ష్మి, సంగమేశ్వర్, తదితరులతో కలిసి శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 19న జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ హాలిడే ఫర్ నేషనల్ హీరో అనే ప్రచారం గతేడాది ప్రారంభించామని, దీనికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈనెల 19న ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల నుంచి శోభాయాత్ర ప్రారంభమై రాంనగర్, ముషీరాబాద్, కవాడిగూడ, ట్యాంక్‌బండ్, సచివాలయం, ఖైరతాబాద్ చౌరస్తా, సోమాజిగూడ, పంజాగుట్ట చౌరస్తా, అమీర్‌పేట, ఎర్రగడ్డ మీదుగా సనత్‌నగర్ చేరుకుంటుందన్నారు. ఈ శోభాయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రామచంద్రం, తదితరులు పాల్గొంటారన్నారు. శివాజీ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు సునీల్, బాబా పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.

బండ్ల గణేశ్‌కు నా ఇంటిని అద్దెకిచ్చా: నౌహీరా షేక్



సమావేశంలో మాట్లాడుతున్న నౌహీరాషేక్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): 'బండ్ల గణేశ్‌కు నా ఇంటిని అద్దెకు ఇచ్చాను.. నా ఇంటిని చూసేందుకు వెళ్లగా ఆక్రమణ అంటూ కేసు పెట్టారు' అని హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి నౌహీరాషేక్ ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని తమ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రూ.75 కోట్ల విలువ చేసే తన ఇంటిని కబ్జా చేసేందుకు బండ్ల గణేశ్ స్కెచ్ వేసాడని ఆమె ఆరోపించారు. ఇంట్లో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని తెలియడంతో వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్లామని, తాము అక్కడ ఉండగానే పోలీసులు వచ్చి కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తెలుసంటూ బండ్ల గణేశ్ తమముందే ఫోన్‌లు చేశాడన్నారు. ఇంటిపై పదకొండు నెలల రెంట్ అగ్రిమెంట్‌ను బండ్ల గణేశ్ ఫోర్జరీ చేశాడని, దీనిపై తమకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పోలీసులు పట్టించుకోలేదన్నారు. ఫిలింనగర్ పోలీసుల తీరుపై డీజీపీ ఫిర్యాదు చేయనున్నట్టు పేర్కొన్నారు.

కులగణన బిల్లు ప్రవేశపెట్టడం హర్షణీయం



జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడంలో కులగణన కీలకపాత్ర పోషిస్తుందని, అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ కుల గణన బిల్లు ప్రవేశపెట్టడం హర్షణీయమని ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల రవిగౌడ్ కొనియాడారు. అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టడం పట్ల పలు బీసీ సంఘాల నాయకులు హర్షం ప్రకటిస్తూ శనివారం ఎర్రగడ్డ హేమావతి నగర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కుల గణన అంశం ప్రధానంగా చేర్చడం, తూచా తప్పకుండా అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలు బీసీ సంఘాల నాయకులు రమేష్‌నాయక్, హర్యానాబేగం, మధుగౌడ్, పేగడ ఆకాష్, కాజా, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే దానం



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్‌లో షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద 30 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఆడపిల్లల పెళ్లికి ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- సందర్శన



అండమాన్ నికోబార్‌లోని పోర్ట్‌బ్లెయిర్‌కు చెందిన మున్సిపల్ బృందం శనివారం జీహెచ్‌ఎంసీని సందర్శించింది. పారిశుధ్య నిర్వహణలో మెరుగైన విధానాలపై అధ్యయనం చేసేందుకు వచ్చిన ప్రతినిధులకు కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఇక్కడ అమలు చేస్తోన్న కార్యక్రమాలను వివరించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు



ప్రతిజ్ఞ చేస్తున్న పంజాగుట్ట ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది

పంజాగుట్ట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడమే కాకుండా, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని, తమకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తామని పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ గౌస్ ఖాన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పంజాగుట్ట చౌరస్తాలో ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు ప్రజలకు వివరించారు. ట్రాఫిక్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కొరకు పాల్పడుతామని, కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ప్రయాణికులకు సహాయ పడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ఆంజనేయులు, శ్రీనివాసులు, భూమేశ్వర్, ఆర్ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్‌గా అసదుద్దీన్



నియామకపత్రం అందుకుంటున్న అసదుద్దీన్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ చైర్మన్‌గా సీనియర్ నేత, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ అజహరుద్దీన్ తనయుడు మహ్మద్ అసదుద్దీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని, తనను పార్టీ గుర్తించి ఈ పదవిని అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అసదుద్దీన్ తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దొంగల అరెస్ట్

66 సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, రూ.10వేలు స్వాధీనం



వివరాలు తెలుపుతున్న రైల్వే ఎస్పీ షేక్‌సలీమా, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సెల్‌ఫోన్లను అపహరిస్తున్న నలుగురితో పాటు ఇద్దరు రిసీవర్లను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. శనివారం సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో రైల్వే ఎస్పీ షేక్ సలీమా, సికింద్రాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి, సికింద్రాబాద్ జీఆర్‌పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ కేసు వివరాలు వెల్లడించారు. సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల చోరీకి సంబంధించి వరుస ఫిర్యాదులు రావడంతో శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఎస్సై మాజీద్, రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది వరంగల్ జిల్లా కమలాపూర్ ప్రాంతానికి చెందిన బోనగంటి చైతన్య(26)ను అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు అమీర్‌పేట్ ఎల్లారెడ్డిగూడకు చెందిన మహ్మద్ రిజ్వాన్ హుస్సేన్(34), నాగారానికి చెందిన మాణిక్ ప్రసాద్(22), మహారాష్ట్ర జలగాంకు చెందిన గణేష్ దిలీప్ పాటిల్(42) అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రకు చెందిన గణేష్ దిలీప్ పాటిల్ పరారీలో ఉన్నాడని ఎస్పీ తెలిపారు. వీరు రైల్వే స్టేషన్‌లో చోరీ చేసిన సెల్‌ఫోన్లను కాటేదాన్‌కు చెందిన నడికుడి మాణిక్యం, ఆబిడ్స్ జగదీష్ మార్కెట్‌లో ఉంటున్న సురేందర్ సింగ్ రాజ్‌పుత్‌కు విక్రయిస్తామని వారు అంగీకరించారు. దీంతో రిసీవర్ల ఇద్దరిపై కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 66 సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, పదివేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న గణేష్ దిలీప్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు

చిన్న దామెర చెరువులో 8.20 ఎకరాల ఆక్రమణ

- పరిశీలించిన హైకోర్టు కమిటీ



బఫర్ జోన్‌లో వేసిన రోడ్డును పరిశీలిస్తున్న హైకోర్టు కమిటీ సభ్యులు

దుండిగల్, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): హైకోర్టు నియమించిన కమిటీ బృందం దుండిగల్‌లోని చిన్న దామెర చెరువును శనివారం సందర్శించింది. రాష్ట్రంలోని వివిధ చెరువుల సంరక్షణ, అభివృద్ధి, వాటి పురోగతి, ఆక్రమణలను పరిశీలించేందుకు హైకోర్టు ఈ కమిటీని నియమించింది. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి.శ్రీకాంత్‌రెడ్డి నేతృత్వంలో చిన్న దామెర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోని భాగాన్ని ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల, ఎంఎల్ఆర్ఐటీఎం, ఎంఎల్ఆర్ఐటీ ఫార్మసీ కళాశాలలు ఆక్రమించినట్లు హైకోర్టులో పిల్ వేసిన నేపథ్యంలో కమిటీ సభ్యులు సందర్శించారు. సర్వేనంబర్‌లు 484, 483, 486, 488, 489, 492లలో మొత్తం 8 ఎకరాల 20 గుంటలు ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్ పరిధిలోకి చొచ్చుకు వచ్చినట్లు గుర్తించారు. ఈ స్థలాన్ని ఆటస్థలాలకు, వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నట్లు తేల్చారు. సందర్శించిన వారిలో కమిటీ సభ్యులతో పాటు ఆర్డీఓ శ్యాంప్రకాష్, గండిమైసమ్మ, దుండిగల్ మండల తహసీల్దార్ సయ్యద్ మతిన్, ఇరిగేషన్ డీఈఈ శ్రీనివాస్, ఏఈఈ సారా, ఏడీ బుచ్చిరెడ్డి, డీఐ గంగాధర్, దుండిగల్ కమిషనర్ కె. సత్యన్నారాయణరావు, ఆర్ఐ భారతి ఉన్నారు.



ఓపెన్ హౌస్ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు

ఓపెన్‌హౌస్‌లతో విద్యార్థులకు మేలు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): స్కూళ్లలో నిర్వహించే ఓపెన్‌హౌస్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని సంస్కార్ ది లైఫ్ స్కూల్ ఫౌండర్, సీఈవో ఏ.మోహనవంశీ అన్నారు. శనివారం ఎర్రగడ్డలోని సంస్కార్ స్కూల్లో ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సరదాగా గడుపుతూ తల్లిదండ్రుల సహాయంతో ఆటలు ఆడి డ్రాయింగ్ వేశారు. విద్యార్థులు వాటర్ హార్వెస్టింగ్, రోడ్డు, వాయు, జల తదితర రవాణా సర్వీసులు, వివిధ రకాల జంతువులు, పక్షులు తదితరాలను వారికి ఇచ్చిన చార్టులలో బొమ్మలను తల్లిదండ్రుల సహాయంతో గుర్తిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.మధుమతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ విభాగాల అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దేదీప్య

అధికారులు అందుబాటులో ఉండాలి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి వివిధ విభాగాల అధికారులు తప్పనిసరిగా వార్డు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. శనివారం వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీలోని అన్ని విభాగాల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయా విభాగాల అధికారులతో సమస్యలపైన చర్చించారు. ఈ సమావేశంలో సహాయ మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఏఈ అవినాష్, వివిధ విభాగాల అధికారులు ప్రేమ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

- సన్మానం



ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, సభ్యులు భాస్కర్‌నాయుడు, కోటిబాబు, గోపాల్‌రావు, గౌతమ్, ప్రసన్నకుమార్ శనివారం కలిసి సన్మానించారు. - బంజారాహిల్స్



ఎస్ఆర్‌నగర్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మొక్కను అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, గోదాస్ నవీన్, దుర్గాప్రసాద్, బెంజ్‌మిన్, సంతోష్, సనాహుల్లా బేగ్ ఉన్నారు. - అమీర్‌పేట

- ప్రారంభం



హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ కొత్త శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రికెటర్ మహ్మద్ షమీ, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, పింకిరెడ్డి, హాలీవుడ్ నటి అలెగ్జాండ్రియా టైలర్.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వాడవాడలా కేక్ కటింగ్



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎర్రగడ్డలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్, సంజీవ్ తదితరులు

బేగంపేట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా స్వయం సంవృద్ధి సాధించేందుకు చేతి పనులు ఎంతో ఉపయోగపడతాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం బేగంపేటలోని మయూరి మార్గ్‌లో స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరితో కలిసి పలువురు మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు శిక్షణ ఇప్పించి, కుట్టు మిషన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, టి.శ్రీహరి, తాళ్ల రాజయ్య, నరేష్, నారాయణరావు, బంగారు శ్రీను పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కేసీఆర్ కృషి

ఎర్రగడ్డ : పేదల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ తెలిపారు. శనివారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగడ్డలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, నాయకులు జావీద్‌అజీమ్, గంటా మల్లేష్, కృష్ణకుమార్, సయ్యద్‌రసూల్, సర్దార్, అఫ్సర్, యాదగిరి, వార్డు సభ్యుడు రాము, ఎండీ సర్దార్, నర్సింగరావు, శ్రీకాంత్‌గౌడ్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ, తరుణ్, బాలు, ముజ్జు, ధారాసింగ్, నర్సింహ, రూపేష్, అశోక్, గోపి, విజయ్, మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రవీణ, జులేఖ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గజ్జల కాంతం

ఉద్యమకారులను గుర్తించాలి : వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కేసుల నమోదుతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ప్రయోజనాలు కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. దివ్యాంగులు, మహిళలు ఉద్యమంలో పాల్గొన్నా.. కేసులు నమోదు కాలేదని, కొందరు మారు పేర్లు చెప్పడంతో అసలు పేర్లపై కేసులు నమోదైన వివరాలు లేవన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అసలైన ఉద్యమకారులకు తగిన గుర్తింపునివ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు కమిటీ వేసి పార్టీలకతీతంగా పోరాడాలన్నారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమ ద్రోహి అయ్యారన్నారు. కేసీఆర్ జన్మలో మళ్లీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని పిడమర్తి రవి అన్నారు. 250 గజాల భూమి, రూ.25 వేల పెన్షన్ ప్రకటనపై సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. ఇది ఉద్యమకారులకు దక్కిన తొలి గుర్తింపు అన్నారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కాళ్లు పట్టుకునే అవసరం మాదిగ జాతికి లేదు

- **టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్**

రాంనగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఎవరి కాళ్లు పట్టుకునే అవసరం మాదిగజాతికి లేదని, మాదిగల హక్కుల కోసం ఎంతకైనా పోరాటం చేస్తామని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణమాదిగ జాతిని ఆత్మగౌరవం నుంచి బానిసత్వం వైపు నడపాలని అనుకుంటున్నారని ఆరోపించారు. మందకృష్ణమాదిగను నడిపిస్తున్న మనువాద బీజేపీకి తెలంగాణలో ఆస్కారమే లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ జాతి బీజేపీకి ఓటు ద్వారా బుద్ధిచెబుతుందని ఆయన హెచ్చరించారు.

జేఎన్‌టీయూలో అఫిలియేషన్ దందా..!

- **ఇంజనీరింగ్ కళాశాలల గుర్తింపు దరఖాస్తుకు నేటితో ఆఖరు**

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ అధికారులు ఈ ఏడాది త్వరగా అఫిలియేషన్ తీసుకోవాలంటూ తమను ఎందుకు తొందర పెడుతున్నారో అర్థం కావడం లేదని ప్రైవేటు కళాశాలల యాజమాన్య ప్రతినిధులు వాపోతున్నారు. ఎన్‌వోసీలకు ఇచ్చిన గడువును 10 రోజుల ముందుకు ప్రీపోన్‌మెంట్ చేయడం, ఆదివారంలోగా అఫిలియేషన్‌కు దరఖాస్తు చేసుకోకుంటే భారీగా జరిమానా విధిస్తామనడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పైఅధికారులను సంతృప్తిపరచడం కోసమని అఫిలియేషన్ దందాలకు తెరతీయడం సమంజసంగా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యమైతే 100 శాతం ఫీజును జరిమానా అదనంగా చెల్లించాలంటూ.. ఈ నెల 12న యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేరిట విడుదల చేయడం దారుణమని పేర్కొన్నారు. జరిమానాల పేరిట ప్రైవేట్ కళాశాలలపై జేఎన్‌టీయూ భారం మోపితే.. ఆ భారం అటూ ఇటూ తిరిగి ఆయా కాలేజీల్లో చేరే విద్యార్థులపైనే పడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. కాగా, అఫిలియేషన్ ప్రక్రియ ఆలస్యం కాకూడదనే ఈ ఏడాది త్వరగా ప్రారంభించామని వీసీ డాక్టర్ కట్టా నర్సింహారెడ్డి తెలిపారు.

27 నుంచే ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు..

ఈ నెల 27 నుంచే ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో నిజనిర్ధారణ చేస్తామని, మార్చి 20లోగా ఆ ప్రక్రియ పూర్తి చేస్తామని రిజిస్ట్రార్ జారీ చేసిన సర్క్యులర్‌లో ప్రస్తావించారు. వాస్తవానికి గతేడాది ప్రైవేట్ కళాశాలల్లో ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలను ఏప్రిల్ 20 నుంచి నిర్వహించారు. ఈ ఏడాది రెండు నెలలు ముందుగా చేపట్టడానికి కారణాలేమై ఉంటాయా అని పలువురు చర్చించుకుంటున్నారు.

కైతలాపూర్ గ్రౌండ్‌లో డ్రోన్ విన్యాసాలు



డ్రోన్ షోలో సీఎంఆర్ సంస్థ సభ్యులు, మోడళ్లు



డ్రోన్ షోలోని దృశ్యం

అల్లాపూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ ఫ్యామిలీ మాల్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి కైతలాపూర్ గ్రౌండ్‌లో మెగా డ్రోన్ షోను శనివారం నిర్వహించారు. ఈ షోలో సీఎంఆర్ సంస్థకు సంబంధించిన విశేషాలను, తాము అందిస్తున్న విభిన్న రకాల ఉత్పత్తులు, ప్రత్యేకతలను వివరించారు. నగధగలు.. మోడల్స్ హొయలు మరోవైపు సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యూయలరీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లామ్ వాక్ కూడా కళ్లు జిగేల్ మనిపించింది. బిగ్‌బాస్ ఫేం జెస్సీ సారథ్యంలో జరిగిన ఈ ర్యాంప్ వాక్‌లో అందమైన మోడల్స్ ఆభరణాలను మేనిపై మెరిపిస్తూ జ్యూయలరీ ప్రియులను ఆకట్టుకున్నారు. ఎండీ సత్యనారాయణ మాట్లాడుతూ నగరవాసులకు వైవిధ్య భరిత అనుభూతి అందించాలని డ్రోన్ షో నిర్వహించామన్నారు.

అశ్లీల ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్

- **సైబర్ నేరగాడి అరెస్ట్**

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో బాలికలను ట్రాప్‌చేసి అశ్లీల ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్న సైబర్ నేరగాడి ఆటకట్టించారు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు. జాయింట్ సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెంకు చెందిన నిందితుడు ఆర్టిస్ట్ - విజయ్ - కుమార్ - 11005 పేరుతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించాడు. పార్ట్‌టైం జాబ్స్ ఫర్ గర్ల్స్ పేరుతో స్టేటస్‌లు పెట్టేవాడు. అతన్ని సంప్రదించినవారికి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపి, ఫ్రెండ్స్‌గా మార్చుకొని రోజూ చాటింగ్ చేసేవాడు. తన మాయమాటలతో న్యూడ్ ఫొటోలు, న్యూడ్ వీడియోలు తీసుకునేవాడు. ఆ తర్వాత వాటిని అడ్డం పెట్టుకొని బ్లాక్‌మెయిల్ చేసేవాడు. బాధితుల ఫిర్యాదు మేరకు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం రంగంలోకి దిగి టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి సైబర్ నేరగాడిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

వండర్స్ ఆఫ్ ద వైల్డ్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీ

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ ప్రియుల కోసం నికాన్ ఇండియా సంస్థ తొలిసారిగా వండర్స్ ఆఫ్ వైల్డ్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ పోటీని వరల్డ్‌వైడ్ ఫండ్ ఫర్ నేచర్- ఇండియాతో కలిసి నిర్వహిస్తోంది. మార్చి 3 వరకు జరుగుతుంది. విజేతలకు నికాన్ జెడ్ సిరీస్ కెమెరాలు బహుమతిగా అందజేస్తారు. టాప్ 10లో నిలిచిన వారికి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా నేచర్ స్టోర్ మర్చండైజ్‌ను అందించనున్నారు. ఆసక్తి గల వారు నికాన్ ఇండియా వెబ్‌సైట్ (https://capturewithnikon.in/wondersofthewild)లో, ఇన్‌స్టాగ్రామ్ @NikonIndiaOfficialలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు.

నేడు సనత్‌నగర్‌లో అగ్నిమాపకశాఖ ప్రధాన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లో క్రెడాయ్ సహకారంతో రూ. 17 కోట్లతో నిర్మితమైన అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం వర్చువల్‌గా ప్రారంభిస్తారని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. 29,653 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల్లో అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించారు. సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్, మొదటి అంతస్తులో అగ్నిమాపక కేంద్రాలు, రెండో అంతస్తులో కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి కార్యాలయం, డీజీ, అడిషనల్ డైరెక్టర్స్ కార్యాలయం, నాలుగో అంతస్తులో డైరెక్టర్ జనరల్, బోర్డు రూమ్ ఏర్పాటు చేశారు.

త్రోబాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ త్రోబాల్ సంఘం నూతన అధ్యక్షుడిగా వి.నవీన్ యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం యూసుఫ్‌గూడలో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నవీన్, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, కోశాధికారిగా వెంకట్ బాధ్యతలు స్వీకరించారు. శాట్స్ నుంచి అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, జాతీయ త్రోబాల్ సంఘం నుంచి మధు ఎన్నికల పరిశీలకులుగా హాజరయ్యారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేసీఆర్ 70వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, ప్రసన్నలక్ష్మీతో కలిసి కేక్‌ను కట్ చేశారు. టపాసులు పేల్చి, స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు కరాటే రాజు, సుంకు రామచంద్రరావు, కంది నారాయణ, సునీల్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



హోమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

హోమంలో ఎమ్మెల్యే తలసాని..

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయ ఆవరణలో నిర్వహించిన ఆయుష్ష హోమంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రామ్మోహన్‌యాదవ్, కొశికె కిషోర్, మహేందర్, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, మాజీ ధర్మకర్త చంద్రప్రకాష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, గణేష్, నాయకులు బొల్లు శ్రీనివాస్, దర్శనం శివ, వినోద్, జనార్ధన్ పాల్గొన్నారు.

బోయినపల్లి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 6వ వార్డులో గల బోయినపల్లి సెంటర్‌పాయింట్ వద్ద స్థానిక బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను కార్యకర్తలతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండుయాదవ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, విశ్వనాథ్ బాబు, కృష్ణ, జయరాజ్, ప్రకాష్, మల్లేష్, మహేష్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో పహాడి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అడ్డగుట్ట డివిజన్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నక్కా మధు, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు

అనాథలకు పండ్లు పంపిణీ

బోయినపల్లి, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ కార్ఖానలోని ఆర్‌కె అనాథ ఆశ్రమంలో అనాథ వృద్ధులకు శనివారం సికింద్రాబాద్ కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముప్పిడి మధుకర్ తన స్నేహితులతో కలిసి పండ్లు, బ్రెడ్లు, సబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, శేఖర్‌ముదిరాజ్, భాస్కర్, సదానంద్, కృష్ణ, రాజేష్, నిఖిల్, క్రాంతి పాల్గొన్నారు.

గత సంక్షేమ పథకాలు కొనసాగించాలి

- **ఎమ్మెల్యే పద్మారావుగౌడ్**

బౌద్ధనగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం కొనసాగించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. శనివారం సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 89మంది లబ్ధిదారులకు రూ.72లక్షల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం తాము అండగా నిలుస్తున్నామని, సీతాఫల్‌మండిలో కార్యాలయం ఏర్పాటుచేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను సీతాఫల్‌మండి కార్యాలయంలో తెలుపవచ్చునన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు పద్మసుందరి, వెంకటలక్ష్మి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, ప్రసన్నలక్ష్మి, నాయకులు కిశోర్‌కుమార్, కిరణ్‌కుమార్, రామేశ్వర్‌గౌడ్, రామచందర్ పాల్గొన్నారు.

నిలకడలేనివారే పార్టీలు మారతారు

నిలకడలేని నాయకులే పార్టీలు మారుతారని, తాము బీఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తేలేదని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ తెలిపారు. అవసరాలను బట్టి కొంత మంది ఆ పార్టీలో నుంచి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి మారటం సహజమేనన్నారు. కేసీఆర్ హయాంలో పేదలకు ఎంతో లబ్ధిచేకూరిందని, ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో లక్షనగదు, తులం బంగారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఈ పథకం విఫలమవుతుందన్నారు. బంగారం ధరలు ఎప్పటికప్పుడు మార్పులవుతుంటాయని, బంగారం కాకుండా లక్షాయాభైవేల నగదును లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు.

20 నుంచి సామూహిక కుంకుమార్చనలు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20 నుంచి సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే సామూహిక కుంకుమార్చనల కార్యక్రమాన్ని ఈ సంవత్సరం ఆలయ మండపంలో మేరు శ్రీచక్రమునకు కుంకుమార్చన వేదమూర్తులైన శ్రీవిద్యా పండితులు సప్తశతి శ్రీమహవిద్యా పారాయణదారులు, అర్చకుల ఆధ్వర్యంలో మాఘమాసం ఏకాదశిన ప్రారంభిస్తున్నామని, ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ సామూహిక కుంకుమార్చనల సందర్భంగా ప్రతి రోజు అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 9గంటలకు సామూహిక కుంకుమార్చనలు జరుగుతాయని మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈనెల 20న కూరగాయలతో, 21న డ్రైఫ్రూట్స్‌తో, 22న 108 చీరలతో, 23న గాజులతో, 24న అన్ని రకాల పూలు, మిఠాయిలతో అమ్మవారిని అలంకరించనున్నట్లు వివరించారు. చివరి రోజు శాంతి హోమం, పూర్ణాహుతితో కార్యక్రమం ముగుస్తుందన్నారు. సమావేశంలో ఆలయ ధర్మకర్తలు రామ్మోహన్‌యాదవ్, కొశికె కిషోర్, కేఎం కృష్ణ, మహేందర్, అరుణ్ భట్, జగదీష్ ప్రసాద్‌వర్మ, ఎక్స్ అఫీషియో సభ్యులు, ఆలయ ప్రధానార్చకులు రామతీర్థశర్మ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఈఓ, ధర్మకర్తలు

సీఎంను కలిసిన గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గౌరీశంకర్, రవి

రెజిమెంటల్‌బజార్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): 30సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ అభివృద్ధికి సేవలు అందిస్తున్న నాయకులను గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని గ్రేటర్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి ముఖ్యమంత్రికి విన్నవించారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మోండా డివిజన్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కలిశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం నిరంతరం పాటుపడుతున్న వారికి న్యాయం చేకూరేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం పనిచేసే వారికి కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుందని, వారికి న్యాయం చేస్తామని సీఎం అన్నారని వారు తెలిపారు.



సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న గౌరీశంకర్, నందికంటి రవి



నరసింహన్ కన్నన్‌కు శాలువా కప్పి సత్కరిస్తున్న మైనారిటీ సెల్ నాయకులు

నరసింహన్ కన్నన్‌కు ఘన సత్కారం

తిరుమలగిరి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, కంటోన్మెంట్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ పీసీసీ సెక్రటరీ నరసింహన్ కన్నన్‌కు డాక్టరేట్ వరించింది. సామాజిక సేవలో భాగంగా పౌరులకు విశేష సేవలు అందించిన నేపథ్యంలో పూణేలోని అమెరికన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా శనివారం బొల్లారంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కంటోన్మెంట్ పార్టీ మైనారిటీ సెల్ వర్గాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవాని సుందర్ రాజన్, దివా సిదేశా, ఆంథోని జోసెఫ్, నాజర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడమే లక్ష్యం : కార్పొరేటర్ సుచిత్ర



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుచిత్ర

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులో తేవడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లక్ష్యమని కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలో గల ఓల్డ్ బోయిగూడలో గల ఆదయ్య మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి, శిబిరంలో జరుగుతున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అశ్విని బెరిశెట్టి, రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, సీనియర్ నాయకులు చీర శ్రీకాంత్, శ్రీనివాస్, నరేంద్రపాల్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ప్రతిజ్ఞ

రెజిమెంటల్ బజార్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): భద్రతతో కూడిన ప్రయాణానికి ఎల్లవేళలా విధులలో అప్రమత్తంగా ఉంటామని గోపాలపురం ట్రాఫిక్ పోలీసులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ప్రయాణికులు, వాహనదారుల సమక్షంలో గోపాలపురం ట్రాఫిక్ ఎస్‌ఐ సతీష్, కానిస్టేబుల్‌లు ప్రమాణం చేశారు. సమయానికి విధులకు హాజరు కావడం, ట్రాఫిక్ అంతరాయాలు తొలిగించడం, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స అందించి ఆస్పత్రికి తరలించడం, నిషేధాజ్ఞలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తామని మనఃసాక్షిగా ప్రమాణం చేశారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్ఐ సతీష్, సిబ్బంది



తుకారాంగేట్ శ్రీసాయి విద్యార్థి హైస్కూల్ 25వ వార్షికోత్సవం సందర్భంగా మారేడుపల్లిలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను అబ్బురపరిచాయి. ఆర్మీ డ్రెస్, భరత నాట్యం, నాటక ప్రదర్శనలను విద్యార్థుల తల్లిదండ్రులు వీక్షించారు.
- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



ఆత్మీయ సమ్మేళనంలో ఉద్యోగులు

1984 రైల్వే అకౌంట్స్ బ్యాచ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

చిలకలగూడ, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ 1984 రైల్వే అకౌంట్స్ బ్యాచ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం శనివారం సికింద్రాబాద్‌లో నిర్వహించారు. 40సంవత్సరాల క్రితం అనుభవాలు, అనుభూతులు, జ్ఞాపకాలు గుర్తు చేసుకుని సెల్ఫీలు దిగి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, శ్రీనగేష్, బాల, శివకుమార్, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

పద్మశ్రీ గడ్డం సమ్మయ్యకు సత్కారం

పద్మారావునగర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): అరుదైన చిందు యక్షగానం వంటి కనుమరుగవుతున్న కళకు ఊపిరి పోస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను శనివారం పద్మారావునగర్‌లోని స్కైఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు స్కై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు పావని లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను, పారితోషికాన్ని అందజేశారు.



పద్మశ్రీ సమ్మయ్యను సత్కరిస్తున్న స్కైఫౌండేషన్ ప్రతినిధులు

ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా దళిత జర్నలిస్టుకే అవకాశం కల్పించాలి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా దళిత జర్నలిస్టుకే అవకాశం కల్పించాలని దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి దళిత జర్నలిస్టు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రేటర్ జిల్లా అధ్యక్షుడిగా దొమ్మాటి శివకుమార్, గ్రేటర్ గౌరవ అధ్యక్షుడుగా బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగత్‌ప్రకాశ్, బండారు రాజు, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, గ్రేటర్ కార్యదర్శులు మీసాల ఎల్లేష్, మూర్తి, శ్రీశైలం, ఆనంద్, రాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జర్నలిస్టులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో దొంగల అరెస్ట్

- **రైల్వే పోలీసుల అదుపులో ఆరుగురు**
- **పరారీలో ఒకరు**
- **66 సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, రూ.10వేలు స్వాధీనం**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సెల్‌ఫోన్లను అపహరిస్తున్న నలుగురితో పాటు ఇద్దరు రిసీవర్లను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. శనివారం సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో రైల్వే ఎస్పీ షేక్ సలీమా, సికింద్రాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి, సికింద్రాబాద్ జీఆర్‌పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ కేసు వివరాలు వెల్లడించారు. సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల చోరీకి సంబంధించి వరుస ఫిర్యాదులు రావడంతో శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే ఎస్ఐ మాజీద్, రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది వరంగల్ జిల్లా కమలాపూర్ ప్రాంతానికి చెందిన బోనగంటి చైతన్య(26)ను అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు అమీర్‌పేట్ ఎల్లారెడ్డిగూడకు చెందిన మహ్మద్ రిజ్వాన్ హుస్సైన్(34), నాగారానికి చెందిన మాణిక్ ప్రసాద్(22), మహారాష్ట్ర జలగాంకు చెందిన గణేష్ దిలీప్ పాటిల్(42) అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం మహారాష్ట్రకు చెందిన గణేష్ దిలీప్ పాటిల్ పరారీలో ఉన్నాడని ఎస్పీ తెలిపారు. వీరు రైల్వే స్టేషన్‌లో చోరీ చేసిన సెల్‌ఫోన్లను కాటేదాన్‌కు చెందిన నడికుడి మాణిక్యం, అబిడ్స్ జగదీష్ మార్కెట్‌లో ఉంటున్న సురేందర్ సింగ్ రాజ్‌పుత్‌కు విక్రయిస్తామని వారు అంగీకరించారు. దీంతో రిసీవర్ల ఇద్దరిపై కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి 66 సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, పదివేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న గణేష్ దిలీప్ కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.



కేసు వివరాలు తెలుపుతున్న సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ షేక్ సలీమా, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్

క్రీడలతో ఒత్తిడి మాయం : మృధుల

బోయినపల్లి, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని, క్రీడలతో ఒత్తిడి తగ్గుతోందని అథ్లెటిక్స్ క్రీడాకారిణి కొరడా మృధుల అన్నారు. బోయినపల్లిలోని లిటిల్ ఐన్‌స్టీన్ ప్లే స్కూల్ స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం స్పెన్సర్ గ్రౌండ్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆసియా అథ్లెటిక్ క్రీడలలో సిల్వర్ మెడల్ సాధించిన కొరడా మృధుల ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల ప్రిన్సిపాల్ నైనీ శాంతితో కలిసి ఒలింపిక్ టార్చ్ క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ డే క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తూ విద్యార్థుల మానసిక స్థితిని పెంచుతుందని అన్నారు. అనంతరం విజేతలకు ఆమె బహుమతులను అందించి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన క్రీడా నృత్యాలు, పిరమిడ్స్ అందరిని విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న కొరడా మృధుల

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన భూదేవినగర్ రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ శివనగర్ ప్రాంతానికి చెందిన సంతోష్‌కుమార్(47) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. తాగుడికి బానిసై అతను కుడి భాగంలో కిడ్నీ పాడైపోయిందని, తీవ్ర అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెందిన సంతోష్ భూదేవినగర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంతోష్